యథేచ్ఛగా పశువుల అక్రమ రవాణా

● సీతారామ ప్రాజెక్ట్ కెనాలే అడ్డదారి

అశ్వాపురం: పశువుల అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. వారపు సంతలే ప్రధాన కేంద్రంగా పశువుల వ్యాపారం జోరుగా సాగుతోంది. జిల్లాలో చర్ల, వెంకటాపురం, దుమ్ముగూడెం, వాజేడు మండలాలు తదితర ప్రాంతాల్లో వారపు సంతలు జరుగుతుంటాయి. కొందరు వ్యాపారులు రైతుల నుంచి పశువులను కొనుగోలు చేసి మండలంలో సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ దారిని అక్రమాలకు అడ్డదారిగా చేసుకొని వాహనాల్లో పశువులను హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు యథేచ్ఛగా కబేళాలకు తరలిస్తున్నారు. గోదావరి అవతలి నుంచి మండల పరిధిలోని చింతిర్యాలగూడెం గ్రామానికి తరలించి అక్కడి నుండి బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ అటవీ ప్రాంతంలో కంటైనర్‌లలో ఎక్కిస్తున్నారు. ఈ మేరకు రెండు రోజుల క్రితం పశువులను గోదావరి దాటించి వాహనంలో తరలిస్తుండగా చింతిర్యాలలో గ్రామస్తులు అడ్డుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పశువుల అక్రమ రవాణా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

క్లుప్తంగా

ఇసుక, మట్టి అక్రమ రవాణాపై చర్యలు

బూర్గంపాడు: ఇసుక, మట్టి అక్రమ రవాణాపై రెవెన్యూ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. శనివారం తాళ్లగొమ్మూరు నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. ఇసుక, మట్టి అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని తహసీల్దార్ ముజాహిద్ హెచ్చరించారు.

సోలార్‌లైట్లు ఏర్పాటు

అశ్వారావుపేటరూరల్: మండలంలోని బచ్చువారిగూడెం పంచాయతీ రేగళ్లగుంపులో సోలార్ విద్యుత్‌లైట్లను శనివారం ఏర్పాటు చేశారు. సమరిటన్స్ ఫర్ దినేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ సోలార్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయగా, వలస ఆదివాసీలే ఆనందం వ్యక్తం చేశారు.

ట్రాక్టర్ ట్రక్కు చోరీపై కేసు

అశ్వారావుపేటరూరల్: ట్రాక్టర్ ట్రక్కు చోరీ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై శ్రీను తెలిపిన వివరాలా ప్రకారం... మండలంలోని పేరాయిగూడేనికి చెందిన అల్లూరి వెంకట నరసింహారాజుకు చెందిన ట్రాక్టర్ ట్రక్కును ఏప్రిల్ 5న రాత్రి చోరీ గురైంది. దీనిపై శనివారం బాధిత రైతు చేసిన లిఖిత పూర్వక ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాలిక అదృశ్యం

అశ్వారావుపేటరూరల్: బాలిక అదృశ్యంపై శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై శ్రీను తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలిక శుక్రవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో బాలిక తల్లి చేసిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి

దుమ్ముగూడెం: యువకులు క్రీడల్లో బాగా రాణించాలని తాను అన్ని విధాల సహకారంగా ఉంటానని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అన్నారు. మండలంలోని అంజుబాక గ్రామంలో అంజుబాక యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలో శనివారం ముగిశాయి. ఈ మేరకు కొత్తూరు–అంజుబాక జట్ల మధ్యన జరిగిన పోటీలో అంజుబాక జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ బహుమతులను ప్రదానం చేశారు. అంతకు ముందు బలరాం నాయక్ మ్యాచ్‌ను ప్రారంభించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వీరమాచనేని విసీల్, నాయకులు శీరపు అప్పల రెడ్డి, నటరాజస్వామి, సందీప్ రెడ్డి, తాండ్ర నరసింహారావు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎడారి ప్రదీప్, అంజిపాక ప్రీమియర్ లీగ్ కమిటీ సభ్యులు ఉబ్బ వేణు, మాజీ సర్పంచ్ నాగేంద్ర, ఉబ్బ చంటి, సంపత్ పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు అన్యాయం

అశ్వారావుపేటరూరల్: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతులు, కార్మిక వర్గాలతోపాటు యువతను విస్మరించిందని సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. అశ్వారావుపేటలోని జంగారెడ్డిగూడెం మార్గంలో శనివారం పార్టీ నాయకులు తిర్నాటి సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా నిర్మించిన స్తూపం ఆవిష్కరించగా, పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఎస్‌డీ.సలీం, నరాటి ప్రసాద్, గన్నిన రామకృష్ణ, కృష్ణబాబు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు గుర్తింపు కరువు

మణుగూరు టౌన్: ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో అనేక మంది విద్యార్థులు, యువకులు తమ ప్రాణాలను సైతం లెక్కజేయకుండా పోరాటాలు చేశారని ప్రభుత్వాలు మారుతున్నా నేటికీ ఉద్యమకారులను గుర్తించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని విద్యార్థి జేఏసీ మాజీ కన్వీనర్ సుధాకర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ... ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలన్నారు. నాయకులు ఎర్రోళ్ల అనిల్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

శ్రీ ఆంజనేయం..



అశ్వారావుపేటరూరల్: శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



బూర్గంపాడు: సారపాకలో పూజలు..



మణుగూరు రూరల్: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



చర్ల రూరల్: పెదమిడిసిలేరులో..



గుండాలలో..



అన్నపురెడ్డిపల్లిలో..



దమ్మపేట: భక్తాంజనేయ స్వామి ఆలయంలో..



దుమ్ముగూడెం : లక్ష్మీనగరం గ్రామంలో..



చండ్రుగొండ : పోకలగూడెం రామాలయంలో..



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా హనుమాన్ జయంతి

- కిటకిటలాడిన ఆలయాలు
- కాషాయ జెండాలతో రహదారులపై శోభాయాత్ర

హనుమాన్ జయంతి వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే ఆంజనేయస్వామి ఆలయాలకు భక్తులు వెళ్లటంతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భజనలు, హనుమాన్ చాలీసా పఠనం చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధాన రహదారుల్లో హనుమాన్ చిత్రపటాలు, కాషాయ జెండాలతో శోభాయాత్రలు నిర్వహించారు.

–సాక్షి నెట్‌వర్క్

● అంజన్న ఆలయంలో రామయ్య కల్యాణం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణం ఐటీడీఏ రోడ్డులోని అభయాంజనేయ స్వామివారి దేవస్థానంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం శ్రీ సీతారామచంద్ర స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. కల్యాణ వేడుకకు మాజీ ఎంపీ, కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ హాజరై పట్టువస్త్రాలను సమర్పించగా వేద పండితులు కల్యాణ వేడుకను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భోగాల శ్రీనివాస్‌రెడ్డి, తాండ్ర నరసింహారావు, సతీష్, రాము, రాంరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ప్రదీప్, వినోద్, రాజేశ్వరి, కల్యాణి, తిరుతయ్య, దేవకి, రాణి తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ సమస్యా.. కాల్ చేయండి

భద్రాచలంఅర్బన్: ఈదురుగాలులకు చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలు తెగిపడినా రానున్న రోజుల్లో వచ్చే భారీ వర్షాలకు విద్యుత్ స్తంభాలు వంగి ప్రమాదకరంగా మారినా, కరెంటు తీగలు చేతికందే ఎత్తులో ప్రమాదం జరిగేలా కిందకు వేలాడుతున్నా విద్యుత్ సమస్యలు ఏవైనా ఉంటే ఫోన్ చేస్తే పరిష్కరిస్తామని భద్రాచలం డివిజన్ విద్యుత్ శాఖ డీఈ జీవన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి ఫిర్యాదు వచ్చినా వెంటనే స్పందించేలా చర్యలు తీసుకుంటున్నామని, సమస్యాత్మక ప్రాంతాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే విషయంపై ఏఈల తో చర్చిస్తున్నానని, ప్రజలు సహకరించి, ఎక్కడ సమస్య తలెత్తినా సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. కాగా విద్యుత్ అంతరాయంలో ఏర్పడిన సమస్యలను అధికారులకు వినియోగదారులు ఫోన్ చేయవలసిన నంబర్లను విడుదల చేశారు.

భద్రాచలం డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు

సెక్షన్	ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఫోన్ నంబర్	ఏఈ
భద్రాచలం	9491075330/ 9493546483	9440811533
సారపాక	7382633852	9381970722
బూర్గంపాడు	9491075328/9440814873	9440811565
చర్ల	9491075321/7382633854	9440811558
దుమ్ముగూడెం	9491075332/6303975985	9440811554
మణుగూరు	9491075325/9493546493	944081155
అశ్వాపురం	9491075325/9493546493	9440811556
పినపాక	9491075329/ 7702120279	9440811557
కరకగూడెం	7382633853	7901678193

● కిటకిటలాడిన పర్ణశాల



పర్ణశాల పంచవటీ కుటీరంలో భక్తుల రద్దీ

దుమ్ముగూడెం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాలలో హనుమాన్ జయంతి సందర్భంగా వచ్చిన హనుమాన్ మాలధారులతో శనివారం కిటకిటలాడింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన హనుమాన్ మాలధారులు భద్రాచలం ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం అయిన పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకోవడానికి భారీ ఎత్తున తరలివచ్చారు. పర్ణశాలకు భారీగా భక్తులు తరలిరావడంతో జాతర వాతవరణం సంతరించుకుంది. భక్తులు పంచవటీ కుటీరం, నారచీరల ప్రాంతాలను సందర్శించడంతో పర్ణశాల గ్రామం అంతా హనుమాన్ మాలధారులతో, భక్తులతో నిండిపోయింది. స్వామి వారి జయంతి సందర్భంగా ఉదయం 3 గంటల నుండి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

● మజ్జిగ పంపిణీ



మణుగూరు టౌన్: హనుమాన్ జయంతి సందర్భంగా పీవీకాలనీ క్రాస్ రోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మణుగూరు వాసవీక్లబ్ వనితా వైభవం ఆధ్వర్యంలో శనివారం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోసపాటి వెంకటేశ్వరరావు, దోసపాటి నాగేశ్వరరావు, క్లబ్ ప్రతినిధులు రాజేంద్ర ప్రసాద్, బొగ్గవరపు అంజలి, బందారు నర్సింహారావు, శేషుకుమార్, దింటకుర్తి బ్రహ్మయ్య, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ'లో వసూళ్లపై విచారణ

● మేట్లకు డబ్బులిచ్చినట్టు తేలిన వైనం



ఉపాధి కూలీలను విచారణ చేస్తున్న ఎంపీడీఓ

సాక్షి ఎఫెక్ట్..

అశ్వారావుపేటరూరల్: ఉపాధి హామీ పథకంలో కూలీల వద్ద నుంచి వసూళ్లకు పాల్పడిన వ్యవహారంపై శనివారం అధికారులు విచారణ చేపట్టారు. మండలంలోని వినాయకపురంలో జరుగుతున్న ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్ద నుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడగా, దీనిపై శుక్రవారం 'సాక్షి'లో ప్రచురితమైన 'ఉపాధి హామీలో వసూళ్లు' అనే కథనంపై అధికారులు స్పందించారు. ఎంపీడీఓ జీ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వినాయకపురంలో కూలీలను విచారించారు. ఈ విచారణలో దబ్బతోగు గ్రామానికి చెందిన కొంతమంది కూలీలు వేతనాలు పెరిగేలా చేస్తామని చెప్పడంతో రూ.200 చొప్పున నగదు మేట్లకు అందించిన మాట వాస్తవమేనని ఒప్పుకున్నారు. కాగా ఈ విచారణకు మేట్లు హాజరు కాకపోవడంతో వారిని ఎంపీడీఓ కార్యాలయంలో హాజరుకావాలన్నారు. అలాగే దీనికి బాధ్యులైన టెక్నికల్ అసిస్టెంట్‌ను, ఫీల్డ్ అసిస్టెంట్‌ను మార్పు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, రెండ్రోజుల్లో దీనిపై ఆదేశాలు జారీ చేస్తామని ఎంపీడీఓ తెలిపారు.

విద్యార్థుల సంఖ్య పెంచాలి

అన్నపురెడ్డిపల్లి: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేల చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ మహాలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని ఎర్రగుంట జెడ్పీపాఠశాలలో నిర్వహించిన బడి బాట కార్యక్రమంపై ప్రధానోపాధ్యాయులుతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఐదేళ్లు నిండిన చిన్నారులను పాఠశాలలో చేర్పించాలని సూచించారు. మండల నోడల్ అధికారి ఆనంద్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చండ్రుగొండ : ఈ నెల 3 నుంచి బడిబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల విద్యాశాఖాధికారి సత్తెనపల్లి సత్యనారాయణ కోరారు. ఎంపీపీ సమావేశ మందిరంలో ఎంపీడీఓ బయ్యారపు అశోక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ నిర్మలాజ్యోతి, మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు సమక్క, నోడల్ అధికారి ఎం. సత్యనారాయణ పాల్గొన్నారు.

బాలాజీ వేంకటేశ్వర కల్యాణం

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి కల్యాణాన్ని శనివారం వైభవంగా జరిపించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ప్రసాదాచార్యులు స్వామి వారికి అభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

ఇసుక రవాణా అరికట్టేందుకు కందకాలు



కందకాలు తవ్విస్తున్న తహసీల్దార్, ఆర్‌ఐలు

అశ్వాపురం: గోదావరి ఇసుక అక్రమ రవాణాపై వచ్చిన ఫిర్యాదులు మేరకు అక్రమ రవాణాను అరికట్టేందుకు గోదావరి రేవుల వద్ద కందకాలు తవ్వించామని తహసీల్దార్ స్వర్ణలత అన్నారు. మండలపరిధిలోని అమ్మగారిపల్లి, చింతిర్యాల గోదావరి రేవుల నుంచి కందకాలు తవ్వించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు నాగమణి, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పెద్దమ్మతల్లి జాతర



పెద్దమ్మతల్లికి సరుగులు తీసుకొస్తున్న భక్తులు

చండ్రుగొండ : మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లి జాతర ఘనంగా కొనసాగుతోంది. జాతరలో కీలకమైన ఘట్టం అటవీప్రాంతం నుండి సరుగులు తీసుకువచ్చే ప్రక్రియ శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో అటవీప్రాంతం నుండి సరుగులు తీసుకువచ్చి అమ్మవారి సన్నిధిలో అగ్నిగుండం ఏర్పాటు చేశారు. ఉదయం అగ్నిగుండం ప్రవేశం అనంతరం అమ్మవారికి సాంప్రదాయంగా పూజలు చేయనున్నారు.